@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శుక్రవారం 23, ఫిబ్రవరి 2024 || పేజీలు: 04

గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ

- తల్లి రాకతో గద్దెలవైపు ఎగబడిన జనం
- నిర్విఘ్నంగా పూర్తయిన అమ్మవార్ల రాక
- భక్త జనసంద్రంగా మారిన మేడారం
- వనదేవతకు మంత్రి సీతక్క స్వాగతం
- గాల్లోకి తుపాకీ పేల్చిన ఎస్పీ
- నేడు మేడారానికి గవర్నర్, సీఎం

నేటి ఫోకస్ న్యూస్, ములుగు-ఫిబ్రవరి22:

మేడారం మహా జాతరలో రెండో రోజు అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. వనం వీడి జనం మధ్యలోకి సమ్మక్క వచ్చేసింది. చిలకలగుట్టపై నుంచి కుంకుమభరిణె రూపంలో అమ్మవారిని పూజారులు గద్దెపైకి తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. అంతకుముందు చిలకలగుట్ట వద్ద జిల్లా ఎస్పీ శబరీష్ గాల్లోకి కాల్పులు జరిపి అధికార లాంఛనాలతో వనదేవతకు స్వాగతం పలికారు. అమ్మవారి రాక నేపథ్యంలో 'జై సమ్మక్క' అంటూ మేడారం పరిసరాలు మార్మోగాయి. వనదేవతకు స్వాగతం పలుకుతూ భక్తులు దారి పొడువునా ముగ్గులు వేశారు.

మేడారం మహా జనసంద్రమైంది. తల్లుల కోసం నలు దిశల నుంచి పరుగుపరుగున తరలివచ్చిన బిడ్డలతో మహారణ్యం జనారణ్యమైంది. ఎటుచూసినా జనమే జనం. అమ్మ గద్దెలను దర్శించుకోవాలని వస్తున్న జనం అంతా చీమల దండులా కనిపిస్తోంది. జంపన్నవాగులో జనం స్నానాలను ఆచరించి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. భక్తులు వేయికళ్లతో ఎదురు చూస్తున్న తరుణం ఆసన్నమైంది. మేడారంలో సమ్మక్క ఆగమన పూజలు ప్రారంభమయ్యాయి. మిగతా 2లో..

మరో 2 వరాలకు రంగం సిద్ధం

గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ పథకాల అమలుకు

ఈ నెల 27 లేదా 29న మార్గదర్శకాలు..

200యూ.లోపు అర్హులకు మార్చి నుంచి జీరో బిల్లులు

కేబినెట్ సబ్‌కమిటీతో సమీక్ష..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 22:

మరో రెండు పథకాల అమలుకు రంగం సిద్ధమవుతోంది. 200 యూనిట్లలోపు వినియోగదారులకు ఉచిత విద్యుత్తు (గృహజ్యోతి), రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈనెల 27 లేదా 29వ తేదీన ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గ్యారంటీల అమలుకు వేసిన మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులతో గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో..

కరెంట్ కట్ చేస్తే సస్పెన్షనే!

- సర్కార్‌ను బద్నాం చేసేందుకే కొన్నిచోట్ల విద్యుత్తు కోతలు
- విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం

➢ వివరాలు 02లో..

ఉద్రిక్తంగా మారిన ఛలో సెక్రటేరియట్

- షర్మిలను అరెస్ట్ చేసిన పోలీసులు
- నన్నే అరెస్ట్ చేపిస్తావా.. జగన్ నీ అంతు చూస్తా..
- మండిపడ్డ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల..

నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-ఫిబ్రవరి22:

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఉండవల్లిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెగా డీఎస్సీ ప్రకటించాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా.. షర్మిల గురువారం పార్టీ కార్యకర్తలతో కలిసి సెక్రేటరియట్ ముట్టడికి బయలుదేరింది. ఈ క్రమంలో ఆమెను కొండవీటి ఎత్తిపోతల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు షర్మిలను అదుపులోకి తీసుకుని, మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అలాగే పలువురు కాంగ్రెస్ నేతలను కూడా అరెస్ట్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని అడిగితే పోలీసులు ఎందుకు మిగతా 2లో..

రెండేళ్లలోగా పూర్తి చేయాలి

- ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్ట్‌లపై అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్ -ఫిబ్రవరి 22:

శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ), డిండి ప్రాజెక్టుల పనులను సత్వ రంగా పునరుద్ధరించి, మిగతా 2లో..

జాతీయహోదా అంటూ ఏదీ ఉండదు

- జాతీయస్థాయి గుర్తింపునకు చర్యలు
- మేడారం పర్యటనలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు
- మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

నేటి ఫోకస్ న్యూస్, ములుగు-ఫిబ్రవరి22:

మేడారం జాతరను జాతీయ హోదా పండుగగా గుర్తించలేమంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి జాతీయహోదా అంటూ ఏదీ లేదన్నారు. మేడారం జాతరపై కేంద్రానికి ఎలాంటి వివక్ష లేదన్నారు మిగతా 2లో..

సింగరేణిలో 272 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి 22:

సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో 272 పోస్టుల భర్తీకి గురువారం నోటిఫికేషన్ జారీ అయింది. మేనేజ్‌మెంట్ ట్రైనీ(మైనింగ్) పోస్టులు 139, మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఎఫ్ అండ్ ఏ) పోస్టులు 22, మేనేజ్‌మెంట్ ట్రైనీ(పర్సనల్) పోస్టులు 22, మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఐఈ) పోస్టులు 10, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ పోస్టులు 10, మేనేజ్‌మెంట్ ట్రైనీ (హైడ్రో-జియాలజిస్ట్) పోస్టులు 2, మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాదరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

సింగరేణిలో 272 పోస్టుల భర్తీకి
నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి..)

మేనేజ్‌మెంట్ ట్రైనీ(సివిల్) పోస్టులు 18, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ పోస్టులు 3, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 30, సబ్%--%ఓవర్సీస్ ట్రైనీ(సివిల్) పోస్టులు 16 ఇందులో ఉన్నా యి. మార్చి 1 నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో దర ఖాస్తులను స్వీకరించనున్నారు. వైద్యాధికారి పోస్టు మినహా మిగిలిన పోస్టులకు గరిష్ట వయోపరిమితి 30 ఏళ్లు. వైద్యాధికారి పోస్టుకు గరిష్ట వయోపరిమితి 45 ఏళ్లు. అన్ని పోస్టుల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 ఏళ్ల గరిష్ట వయోపరి మితి మినహాయింపు వర్తిస్తుంది. సింగరేణి ఉద్యోగులకు మాత్రం ఎలాంటి వయోపరిమితి లేదు. పూర్తి వివరాల కోసం మార్చి 1 నుంచి సింగరేణి సంస్థ వెబ్‌సైట్ (%ఖ్జూం://ంఎఇశ్రీఎఅఅ వం.ఇశీఎ%) లోని 'కెరీర్'విండోను సందర్శించాలని సంస్థ యాజమాన్యం సూచించింది.

రెండేళ్లలోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రెండేళ్లలోగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కానీ తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుందని స్పష్టం చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు జరగాలని, ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలసి గురువారం సచివాలయంలో ఆయన ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు సంబంధించి 44 కిలోమీటర్ల సొరంగ మార్గం పనుల్లో 9 కిలోమీటర్ల మేర తవ్వకం జరగాల్సి ఉందని, రెండు వైపులా నుంచి సొరంగం తవ్వకాల పనులు నిర్వహించాలని ఉత్తమ్ ఆదేశించారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు అంటున్నాయని, ఆ మేరకు గడువు పెట్టుకుని పనులు చేయాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడం, పనులను వేగిరం చేయడానికి అధికారులతో కమిటీ వేయాలని ఆయన నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను కోరారు. అలాగే 95% పూర్తయిన డిండి ప్రాజెక్టుతో పాటు పెండ్లి పాకాల జలాశయం పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. భూసేకరణకు రూ.90 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. కొత్త ఆయకట్టుకు నీరిచ్చే పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. సమీక్షలో ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్, జైవీర్ రెడ్డి, బి.లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఈఎన్సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను బకాయిలపై రాయితీ
- వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పొడిగించాలి
- ప్రభుత్వానికి జిహెచ్ఎంసి లేఖ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి22:

వన్‌టైమ్ సెటిల్మెంట్‌గా ఆస్తిపన్ను బకాయిల పెనాల్టీలపై 90 శాతం రాయితీ సదుపాయాన్ని మరోమారు కల్పించాల్సిందిగా జీహెచ్ఎంసీ ప్రభుత్వానికి నివేదించింది. జీహెచ్ఎంసీకి ప్రధాన ఆదాయ వనరు ఆస్తిపన్నే కనుక దీనిపై దృష్టి సారించాలన్నారు. త్వరలో ముగియనున్న ఈ ర్థికక సంవత్సర ఆస్తిపన్ను వసూళ్ల లక్ష్యం రూ. 2100 కోట్లు అయినప్పటికీ, గతనెల 20 వరకు రూ.1269 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ప్రస్తుతం జీహెచ్ఎంసీ ఆర్థిక కష్టాల్లో ఉంది. నెలనెలా సిబ్బంది జీతభత్యాల చెల్లింపులకే కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గతంలో పలు పర్యాయాలు కల్పించిన ఓటీఎస్ సదుపాయాన్ని మరోమారు కల్పించాల్సిందిగా కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ స్కీమ్ అమల్లోకి వస్తే ఆస్తిపన్ను బకాయిదారులు అసలుతో పాటు బకాయిల వడ్డీలపై కేవలం 10 శాతం పెనాల్టీ చెల్లిస్తే సరిపోతుంది. అది ఎందరికో వెసులుబాటుగా ఉండటమే కాక జీహెచ్ఎంసీ కష్టాల నుంచి గె÷-టటెక్కేందుకూ ఉపకరిస్తుంది. ఈ అంశాన్ని వివరిస్తూ లేఖ రాశారు. పరిశీలనలోకి తీసుకుని ప్రభుత్వం అవకాశం కల్పించగలదని ఆశిస్తున్నారు. 4,95,628 ప్రైవేట్ యజమానుల భవనాలకు సంబంధించి బకాయిలు రూ.1887.59 కోట్లు కాగా, వడ్డీల పెనాల్టీలతో కలిపి అవి రూ.4522.18 కోట్లకు పేరుకు పోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 1800 భవనాల నుంచి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలు రూ. రూ.1622.16 కోట్లు కాగా, వడ్డీల పెనాల్టీలతో సహ అవి రూ.5281.21 కోట్లకు పేరుకుపోయాయి. అన్నీ వెరసి పేరుకు పోయిన మొత్తం బకాయిలు రూ.9803.39 కోట్లు ఉన్నట్లు అంచనా.

మేడారం జాతర ఆత్మగౌరవ ప్రతీక

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి22:

తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాలచేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా మాజీముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో సమ్మక్క, సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరీ లోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలలనుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను కేసీఆర్ ప్రార్థించారు.

రెండు స్థానాల్లో పోటీ: తమ్మినేని

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి22:

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్‌తో పొత్తు విషయంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో సీపీఎం రెండు స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. పొత్తు ఉన్నా లేకున్నా రెండు ఎంపీ సీట్లలో పోటీ చేస్తామని తమ్మినేని తెలిపారు. లోక్ సభలో కాంగ్రెస్ తో పొత్తు ఉంటుందా లేదా అనేది కాంగ్రెస్ తేల్చాలి అని అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు ఉండాలని ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. కమ్యునిస్టులతో కలిసి పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సుముఖంగా ఉందని ఆయన చెప్పారు.మరోవైపు.. కాంగ్రెస్ పట్ల బీఆర్ఎస్ శత్రువూరిత వైఖరి అవలంభిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ అవినీతి సొమ్మును కక్కించేందుకు ప్రభుత్వానికి సహకరిస్తామని తమ్మినేని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేసినప్పటికీ.. ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు మాత్రం ఎమ్మెల్యేగా గెలుపొందారు. మరోవైపు.. కేంద్రంలో వామపక్షాలు కాంగ్రెస్‌కు మద్ధతు ఇస్తున్న సంగతి తెలిసిందే.

మరో 2 వరాలకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయించుకునే పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, ఇప్పుడు గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను అమల్లోకి తేవాల్సి ఉందని చెబుతూ అందుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. 200 యూనిట్లలోపు వినియోగించే గృహ విద్యుత్ వినియోగదారులకు మార్చి నుంచి జీరో బిల్లులు జారీ చే యాలని స్పష్టం చేశారు. అనుమానాలు/అపోహలకు తావు లేకుండా 'గృహ జ్యోతి' పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి.. 200 యూనిట్లలోపు కరెంట్ వాడే వారందరికీ మార్చి మొదటి వారంలో జీరో బిల్లులు జారీ చేయాలని నిర్దేశించారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డు), యునీక్ సర్వీస్ నంబర్లను పొందుపరచడంతో తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోకుండా చూడాలని, ఆయా వివరాలను నవీకరించుకునే అవకాశం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యుత్తు బిల్లుల కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లలో సవరణ ప్రక్రియకు అవకాశం ఇవ్వాలని నిర్దేశించారు. తప్పులను సవరించుకున్న అర్హులందరికీ తదుపరి నెల (మార్చిలో సరి చేసుకుంటే ఏప్రిల్‌లో.. ఏప్రిల్‌లో సవరించుకుంటే మేలో జీరో బిల్లు) నుంచి పథకం అమలు చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తు శాఖ తగినంత ప్రచారం చేపట్టాలని సూచించారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాల్సిన బాధ్యత అధికారుల మీదే ఉందని స్పష్టం చేశారు. ఇక, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే .. వారికి తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో అప్లికేషన్లు పెట్టుకునే వెసులుబాటును నిరంతర ప్రక్రియగా అమలు చేయాలని సూచించారు. ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించాలని, దీనిపై గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరపాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంటవెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, ట్రాన్స్‌కో/జెన్‌కో సీఎండీ సయ్యద్ అలీ మూర్తుజా రిజ్వీ, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రితోపాటు ఇత ర అధికారులు పాల్గొన్నారు.

కరెంట్ కట్ చేస్తే... సస్పెన్షనే!

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 22:

ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా విద్యుత్ కోతలు విధించే అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ కోత లు మొదలయ్యాయన్న ప్రచారం నేపథ్యం లో సీఎం గురువారం సచివాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు.

"గత ప్రభుత్వ హయాంలో నియమితు లైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యు త్సాహంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపే రు తెచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా విద్యుత్తు కోతలు విధిస్తున్నారనే సమాచారం మా కుంది. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేం దుకు, కరెంట్ సరఫరాపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. సాంకేతిక సమస్య లు, ప్రకృతి వైపరీత్యాల కారణంగానే విద్యుత్తు సరఫరాకు అంతరాయాలు రా వాలి. తప్పితే, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కరెంట్ కోతలకు కారణమైతే వారిపై చర్యలు తప్పవు. రాష్ట్రంలో ఎక్కడైనా అకా రణంగా కరెంట్ సరఫరాకు అంతరాయం కలిగిస్తే, దానికి కారకులైన బాధ్యులు/ అధికారులపై కఠిన చర్యలు తీసుకుం టాం" అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిం చారు. ఎక్కడైనా ఐదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే, అందుకు గల కారణాలపై వెంటనే సమీక్ష నిర్వహించాలని అధికారు లకు నిర్దేశించారు. సచివాలయంలో గురువారం వివిధ పథకాల అమలుపై సమీక్షకు ముందు విద్యుత్తు కోతలు అంటూ జరుగుతున్న ప్రచారంపై అధికా రులను సీఎం ఆరా తీశారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన ఘటనలను ఉదాహరిస్తూ విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, గత ఏడాది జనవరి, ఫిబ్రవరితో పోలిస్తే.. గత రెండు నెలల్లో విద్యుత్తు వినియోగం పెరిగిందని, దానికి తగ్గట్లుగా కరెంట్ సరఫరా చేస్తు న్నామని ట్రాన్స్‌కో/ జెన్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ స్పష్టం చేశారు. "ఫిబ్రవరి లో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు సగటున 264.95 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండగా.. గత ఏడాది ఇదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే. గత ఏడాది జనవరిలో 230.54 మిలియన్ యూనిట్ల రోజువారీ సగటు వినియోగం ఉండగా.. ఈ ఏడాది జనవరిలో అంత కంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్ల వినియోగం రికార్డయింది" అని వివరించారు. ఇటీవల మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో కొంత్తసపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని నివేదించారు. దానికి కారణాలు ఏమిటని సీఎం ప్రశ్నించగా.. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చు తగ్గులను డీఈలు సరిచూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతోనే సమస్య తలెత్తిందని వివరించారు. అలా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశిం చారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధి లోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని నిర్దేశించారు."రాష్ట్రంలో డిమాం డ్‌కు అనుగుణంగా సరిపడ విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా చేస్తున్నాం. ఎక్కడా కోతలు విధించడం లేదు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం పెరిగింది. డిమాండ్ అధికంగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో వినియోగానికి తగ్గట్లు విద్యుత్‌ను అందించడానికి వీలుగా అనేక చర్యలు చేపట్టాం. గతంతో పోలిస్తే.. విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగింది. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు. ఇదేం పద్ధతి!? డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నా.. కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదే' అని విద్యుత్తు శాఖ అధికారులకు సీఎం రేవంత్ నిర్దేశించారు.

గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ

(మొదటి పేజీ తరువాయి..)

చిలుకలగుట్ట నుంచి సమక్కను తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు. కుంకుమభరణి రూపంలో ఉన్న సమ్మక్కను కోయ పూజారులు గద్దెపై ప్రతిష్ఠించడంతో ప్రధాన ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. కాగా.. ఇప్పటికే సారమ్మను ఆదివాసీ పూజారులు కొమ్మ బూరలు ఊదుతూ, డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా గద్దెలపై కొలువుదీరారు. చివరగా సమక్క రాకతో జాతరలో కీలక ఘట్టం మొదలయ్యింది. సమక్క గద్దెపైకి చేరడంతో భక్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం మహా జాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తుండటంతో మేడారం భక్తజనసంద్రంగా మారింది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్ల గద్దెలను భక్తులు దర్శించుకుంటున్నారు. ఇసుకేస్తే రాలనంతగా మేడారం ప్రాంగణం జనంతో నిండిపోయింది. గద్దెల దగ్గర భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. మేడారం పరిసర ప్రాంతాలు గూడారాలతో పరుచుకున్నాయి. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు ఇప్పటికే చేరుకోగా.. సారలమ్మ రాకతో మేడారం దేవనగరిగా మారిపోయింది. కన్నెపల్లి కల్పవల్లి పాదస్పర్శతో మహాజాతర తొలిఘట్టం ప్రారంభమైంది. రెండేండ్ల ఎదురుచూపుల తర్వాత సమ్మక్క,సారలమ్మ బుధవారం గద్దెలకు చేరుకోవడంతో మేడారం భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. కన్నెపల్లి-మేడారం దారంతా భక్తజనం ప్రణమిల్లింది. జంపన్నవాగు జన సందోహంతో పరవళ్లు తొక్కింది. తల్లి సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంత కండ్లు చేసుకొని పులకించింది. మేడారం మహా జాతరలో తొలి ఘట్టం బుధవారం నిర్విఘ్నంగా పరిపూర్ణమైంది. కన్నెపల్లి నుంచి తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. సారలమ్మను కనులారా దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. సారలమ్మను తోడ్కొని వచ్చే ప్రధాన వడ్డె (పూజారి) కాక సారయ్య సహా ఆయనను అనుసరించే ఇతర వడ్డెలు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, మహారాష్ట్రలోని సిరోంచ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ, కోయ గిరిజనుల పూజా విన్యాసాలతో కన్నెపల్లి మార్మోగింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్క-సారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కన్నెపల్లి సారలమ్మ గుడి నుంచి మేడారంలోని గద్దెల వరకు తోడ్కొని బయల్దేరారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ తమ ఇంటి ఆడబిడ్డకు నీళ్లారగించి, చీరెసారె పెట్టి, కొబ్బరికాయలు కొడుతూ మంగళహారతులు పట్టారు. అక్కడినుంచి జంపన్న వాగుకు చేరుకోగా.. జంపన్న తన అక్క సారలమ్మ కాళ్లుకడిగి మేడారానికి సాగనంపారు. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకోగా.. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజుల వడ్డెలు ఘనస్వాగతం పలికారు. అక్కడ ముగ్గురు దేవతల ప్రతినిధులు వారి వారి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క కూడా చేరుకోవడంతో ఇక ప్రధాన ఘట్టంలో చివరి అంకం కూడా ముగిసింది. సమ్మక్క గద్దెకు చేరిందన్న వార్తతో జాతర ప్రాంగణం నుంచి భక్తులు తండోపతండాలుగా పరుగులు తీశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం అత్యంత నియమ నిష్ఠలతో పూజారులు అమ్మవార్లను గద్దెలపైకి చేర్చారు. కన్నెపల్లి నుంచి మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువైపులా జనం పోటెత్తారు. శివాలూగె శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ జనం సమ్మక్క,సారలమ్మకు నీరాజనం పలికారు. ఆదివాసీ సంప్రదాయ విన్యాసాలతో డోలి మోతలు, కొమ్ము బూరల నాదాలతో దద్దరిల్లాయి. మేడారం జాతరలో అత్యంత ఉద్విగ్నతకు లోనయ్యే ఘట్టం సమ్మక్క ఆగమనం. గురువారం చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి రావడంతో భక్తుల మొక్కులు అందుకుంటున్నది. సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య సమ్మక్క తల్లిని గద్దెలపై ప్రతిష్ఠించారు.

నేడు మేడారం జాతరకు సిఎం రేవంత్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి22:

ఆసియాలో అతి పెద్ద గిరిజన కుంభమేళా మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 23న శుక్రవారం వెళ్ళనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ఆయన వెళతారు. మేడారం జాతర బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ జాతర ఈ నెల 24 వరకు కొనసాగుతోంది. రెండేళ్ళకొకసారి జరిగే ఈ జాతరకు రాష్ట్రం నుంచే గాకుండా వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ముఖ్యమంత్రి రాక సంధర్భంగా అధికారులు ఇప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులతో పాటు విఐపీలు కూడా జాతరకు వస్తున్నందున అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

ఉద్రిక్తంగా మారిన
ఛలో సెక్రటేరియట్

(మొదటి పేజీ తరువాయి..)

అరెస్ట్ చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని కడిగిపారేశారు. మెగా డీఎస్సీ పేరుతో సీఎం జగన్ దగా డీఎస్సీ ఇచ్చారని మండిపడ్డారు. వైఎస్ వారసత్వం అంటే ఇదేనా అని సూటిగా ప్రశ్నించారు. మహిళనని కూడా చూడకుండా తనను రాత్రి సమయంలో పోలీసు స్టేషన్‌లో ఉంచారని విరుచుకుపడ్డారు. పోలీసులు అరెస్ట్ చేసే సమయంలో తన చేతికి గాయమైందని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. 'నన్నే అరెస్ట్ చేపిస్తావా.. జగన్ నీ అంతు చూస్తా' అంటూ సొంత అన్న, సీఎం జగన్‌కి షర్మిల మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ రోజు తన పరిస్థితిని చూసి తన తండ్రి దివంగత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి ఆత్మ క్షోభిస్తుందని, తన తల్లి ఎంతో బాధపడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో వినతి పత్రం ఇద్దామని వస్తే ఎవ్వరూ అందుబాటులో లేని పరిస్థితి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయానికి ఎందుకు రారని ప్రశ్నించారు. చివరకు సీఎస్ కూడా సచివాలయంలో ఉండరన్నారు. ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. ఏపీలో అసలు పరిపాలన లేదన్నారు. విశాఖపట్నం స్టీల్ ఎ÷-లాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం కాపాడట్లేదని మండిపడ్డారు. పోలవరం ఇంకా పూర్తి చేయలేకపోయారని చెప్పారు. రైతులకు పంట బీమా కూడా ఇవ్వలేదని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జాతీయహోదా అంటూ ఏదీ ఉండదు

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఈ జాతరను జాతీయ పండుగగా నిర్వహించాలని రాష్ట్ర నేతలు అడుగుతున్నారని, కానీ.. జాతీయ పండుగ అనే విధానం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. మేడారానికి జాతీయ గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఫిబ్రవరి 22వ తేదీ గురువారం రోజున మేడారంలో సారలమ్మను దర్శించుకొని నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడి పంటలతో దేశమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లుగా తెలిపారు. ములుగులో గిరిజన వర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తామని, ఈ ఏడాదే ప్రవేశాలకు అనుమతిస్తామని వెల్లడించారు. ఇందులో ఎక్కువ సీట్లుస్థానిక గిరిజన బిడ్డలకే ఇస్తామన్నారు. రూ. 900 కోట్లతో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని నిర్మిస్తున్నామని.. వర్సిటీ భవనాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేత సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... బీజేపీకి గిరిజనులపై ప్రేమలేదన్నారు. బీజేపీ కపట ప్రేమ బయటపడిందని మండిపడ్డారు. మేడారంపై బీజేపీ వైఖరి దుర్మార్గమన్నారు. కిషన్ రెడ్డి మూర్ఖంగా మాట్లాడారని... బీజేపీది ధ్వంద వైఖరి అంటూ విరుచుకుపడ్డారు.

సిద్దిపేట అగ్నిప్రమాదంపై దర్యాప్తు

- వేగంగా పునరుద్ధరణ చర్యలు
- యధావిధిగా విద్యుత్ సరఫరా
- ఘటనాస్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం

నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట-ఫిబ్రవరి22:

సిద్దిపేట సబ్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదంపై అన్ని కోణాల్లో విచారణ

చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రైతులకు ఇబ్బందిలేకుండా వ్యవసాయానికి ఉదయం నుంచి కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. గురువారం ఉదయం ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. దురదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం జరిగిందన్నారు. మూడు రోజుల వరకు కరెంట్ రాదనుకున్నాం ..కానీ వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ ఇచ్చామన్నారు. సిద్దిపేట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మంటలు భారీగా ఎగసిపడుతుండటంతో సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. సబ్ స్టేషన్‌లో అగ్ని ప్రమాదం కారణంగా సిద్దిపేట పట్టణంతోపాటు పరిసర మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లకు కూడా మంటలు వ్యాపించడంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతో ప్రాణ నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హైదరాబాద్ నుంచి ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిని మంత్రి పొన్నం ప్రభాక్ సందర్శించారు. కారణాలు తెలుసుకున్నారు. అధికారులతో చర్చించి త్వరగా పునరుద్ధరణ చేపట్టాలన్నారు. సిద్దిపేటలోని 220 కేవీ సబ్ స్టేషన్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగలేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. పీటీఆర్ పేలిపోవడం వల్లే సబ్ స్టేషన్‌లో ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. మూడు అగ్నిమాపక యంత్రాలతో మంటలు ఆర్పామన్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని పేర్కొన్నారు. జరిగిన ప్రమాదంపై విచారణకు ఆదేశించామని మంత్రి చెప్పారు. కాగా, సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఉన్న 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి 7గంటల ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఈ ప్రమాదంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. సబ్‌స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు రేగాయి. దీంతో స్థానికులు భయ భ్రాంతులకు గురయ్యారు. ఈ ప్రమాదంలో కోట్లాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. విద్యుత్ ట్రిప్ కావడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే గతకొంతకాలంగా ప్రతిదానికి విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ తాజాగా ఈ ప్రమాదంపైనా విమర్శలకు దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి సబ్ స్టేషన్ల నిర్వహణ కూడా సరిగా రావడం లేదని బీఆర్ఎస్ విమర్శిస్తే.. గత ప్రభుత్వంలో చేపట్టిన నాసి రకం పనుల వల్లే ప్రమాదం జరిగిందని కాంగ్రెస్ ఎదురుదాడికి దిగింది. ఈ ఘటనకు రాజకీయం రంగు పులుముకుంది. విద్యుత్ సరఫరా నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శించాయి. కాంగ్రెస్ ను ఓడించిన సిద్ధిపేట ప్రజలను చీకట్లో మగ్గపెట్టి ఆ పార్టీ పగ తీర్చుకుంటోందంటూ హరీష్ రావు విమర్శలు గుప్పిస్తున్నారు. సిద్దిపేట పట్టణంతోపాటు 5 మండలలాకు సరఫరా నిలిచిపోయిందంటూ మండిపడుతున్నారు. దాదాపు మూడు గంటల పాటు సబ్ స్టేషన్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. అక్కడి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి మాట్లాడిన హరీశ్ రావు తక్షణం హైదరాబాద్ నుంచి విచారణ బృందాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు

సిద్ధిపేటకు చేరుకున్న తర్వాత వాళ్లతో మాట్లాడిన హరీశ్ రావు ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తక్షణం విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే అగ్ని ప్రమాదాలు అనుకోకుండా సంభవిస్తాయని వీటికి ఎవరూ కారకులు కారని కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగింది. సబ్ స్టేషన్ లో అగ్నిప్రమాదానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏంటని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల విమర్శలను తిప్పికొట్టిన కాంగ్రెస్...రెండు నెలల క్రితం వరకు మీ పార్టీయే అధికారంలో ఉందని వారు ఎందుకు నిర్వహణ పట్టించుకోలేదని మండిపడింది. అగ్నిప్రమాదం జరిగిన ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఇలాంటి చౌకబారు విమర్శలు ఏంటని మండిపడింది.

కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు

- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం కసరత్తు
- బిఆర్ఎస్‌ను అణచివేసేలా వ్యూహాలు
- క్షేత్రస్థాయి నుంచి నరుక్కువస్తున్న రేవంత్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి 22:

అటు నుంచి నరుక్కు వద్దాం అన్న రీతిలో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొదపెడాతమన్న రీతిలో రాజకీయాలు ఉండబోతున్నాయి. ఆ పార్టీని లేవకుండా చేయాడమే ప్రధాన వ్యూహంగా రాజకీయం నడుస్తోంది. ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో మూడో అభ్యర్థిగా పోటీ పెట్టాలన్న ఆలోచన ఉన్నా కాంగ్రెస్ ఎందుకనో మిన్నకుంది. బిఆర్ఎస్‌కు ఛాన్స్ ఇచ్చింది. వద్దిరాజు ఎంపిగా గెలుపొందారు. అవసరాన్ని బట్టి ఎంపిలు, ఎమ్మెల్యేలు ఎప్పుడైనా అధికార పార్టీలో చేరడం ఖాయం. తాజా రాజకీయాల్లో అధికారంలో లేకుండా ఉండలేకపోతున్నారు. అధికార పార్టీలో ఎప్పుడు దుంకుదామా అన్న ఆత్రుతతో ఉన్నారు. అయితే గతానికి భిన్నంగా తెలంగాణ కాంగ్రెస్ వ్యవహరిస్తోంది. చాలా దూకుడుగా ఉండే సిఎం రేవంత్ రెడ్డి ఆచితూచి వ్యవహరిస్తున్నారు. వెంటనే ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఎందుకంటే వారు ఎప్పుడైనా పార్టీలో చేరుతారు. అందుకే జాగ్రత్తగా వెళుతున్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేలా చేస్తున్నారు. ఎందుకంటే రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే గ్రామస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుంది. ఇదే వ్యూహంతో సిఎం రేవంత్ ఇప్పుడు ముందుకు సాగుతున్నారు. అందుకే కాంగ్రెస్ క్షేత్రస్థాయి రాజకీయం మారుతోంది. మరోపక్క, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడం దృష్టి పెట్టిన కాంగ్రెస్ కూడా మునిసిపాలిటీలపై పట్టుకోసం అడుగులు వేస్తోంది. లోక్‌సభ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో సగానికిపైగా మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను బలహీన పరిచేందుకు గతంలో బీఆర్ఎస్ ఏ ఎత్తుగడలు వేసిందో అవే ఎత్తులను హస్తం నేతలు ఇప్పుడు అమలు చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలు జరగడానికి ఇంకా ఏడాది గడువు ఉండడంతో మెజారిటీ పాలక వర్గాలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుందని గుర్తించవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున గెలిచిన అభ్యర్థులు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గూటికి చేరడం చూశాం. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే ఈ సీన్ రివర్స్ అయ్యింది. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. గతంలో కాంగ్రె÷-సను వీడి బీఆర్ఎస్‌లో చేరిన వారు కూడా సొంతగూటికి చేరుతున్నారు. మునిసిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు అధికమయ్యాయి. ఇన్నాళ్లూ బీఆర్ఎస్ చేతిలో ఉన్న మునిసిపాలిటీ పాలకవర్గాలు ఒక్కొక్కటిగా హస్తగతం అవుతున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికలు వల్లనైతేనేమీ, ఎక్స్ అఫీషియో ఓట్లు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల ఫిరాయింపుల వల్లనైతేనేమీ రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీల్లో 90 శాతానికి పైగా బిఆర్ఎస్ పార్టీకే దక్కాయి. దీంతో రాష్ట్ర స్థాయి నుంచి స్థానిక సంస్థల వరకూ బీఆర్ఎస్ హవా నడిచింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. మున్సిపాలిటీల పాలకవర్గాలు అధికార పార్టీ బాట పడుతు న్నాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటిదాకా 34 మున్సిపాలిటీల పాలక వర్గాల్లో చైర్మన్, వైస్ చైర్మన్లపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ్యులు అవిశ్వాస తీర్మానాలు పెట్టారు. ఇందులో 30 మున్సిపాలిటీల్లో పాలకవర్గ సమావేశాలు కూడా జరిగాయి. వీటిలో 15 మున్సిపాలిటీల్లో పాలకవర్గం ఎన్నికలకు నోటిఫికేషన్లూ జారీ అయ్యాయి. తొమ్మిది మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగ్గా ఆరు మున్సిపాలిటీల్లో జరగాల్సి ఉంది. ఎన్నికలు జరిగిన 9 మున్సిపాలిటీలూ అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం అయ్యాయి. మహబూబ్‌నగర్, నేరేడుచర్ల, కోదాడ, భూపాలపల్లి, నాస్‌పూర్, మంచిర్యాల, నల్లగొండ, వేములవాడ మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరగా.. జగిత్యాల, భువనగిరి, ఖానాపూర్, హుజూర్‌నగర్, సుల్తానాబాద్, నారాయణఖేడ్ మున్సిపాలిటీల పాలకవర్గ ఎన్నికలు ఈ నెల 28న జరగనున్నాయి. ఇవి కాక మరో 20 మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కసరత్తు జరుగుతోంది. మరోపక్క, బీఆర్ఎస్ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లు అధికార కాంగ్రెస్ పార్టీ టచ్‌లోకి వెళుతున్నారు. ఇవి హస్తగతం అయితే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది. ఎన్నికల ముందు దీనిని పూర్తి చేసుకుని తరవాత ఎమ్మెల్యేల వైపు చూడవచ్చన్నది కాంగ్రెస్ ఎత్తుగడగా ఉంది. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఈ కసరత్తు పూర్తి చేసే అవకాశం ఉంది.

ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు

- కసరత్తు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

- జైలు వార్డర్లకు మొదలైన శిక్షణ..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి22:

లోక్‌సభ ఎన్నికల కంటే ముందే తెలంగాణలో కొలువుల జాతర ప్రారంభం కానుంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే అన్ని నోటిఫికేషన్‌లు విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. కొత్త నోటిఫికేషన్‌లకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం యత్నిస్తోంది. వారం రోజుల్లో 11 వేల పోస్ట్‌లతో మెగా డీఎస్సీ (ఆ÷ూఅ) నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. మరోవైపు సింగరేణి లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. 474 పోస్టుల భర్తీకి సింగరేణి అధికారులు కసరత్తు మమ్మరం చేశారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సింగరేణి అధికారులు సమావేశం అయ్యారు. ఇప్పటికే 563 పోస్టులకు గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇకపోతే జైళ్ల శాఖలో కొత్తగా 136 మంది వార్డర్లు ఎంపికయ్యారు. గురువారం నుంచి చంచల్‌గూడ జైల్లో నూతన వార్డర్లకి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో 136 మంది వార్డర్లుగా ఎంపికయ్యారు. జైళ్ళ శాఖ ప్రధాన కార్యాలయానికి 85 మంది రిపోర్టు చేయగా.. వీరిలో ఏడుగురు మహిళా వార్డర్లు ఉన్నారు. వార్డర్లుగా ఎంపికైన వారికి ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందించిన విషయం తెలిసిందే. చంచల్‌గూడ జైలు ఆవరణలో వార్డర్లకి జైళ్ళ శాఖ డీజీ సౌమ్యామిశ్రా శిక్షణా కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.నూతన వార్డర్లందరికీ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా శుభాభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది చిన్న విషయం కాదని తెలిపారు. సమాజంలో మీ సర్వీస్ ఇవ్వడానికి ముందుకు రావడం గర్వకారణమన్నారు. దేశంలో తెలంగాణ జైళ్ళ శాఖకు ఎంతో పేరు ఉందన్నారు. ఆ పేరును మరింత పెంపొందించడానికి అందరూ కూడా భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

మేడారంలో భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు

- పరిసరాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య
- మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

నేటి ఫోకస్ న్యూస్, ములుగు-ఫిబ్రవరి22:

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో గురువారం ఉదయం నుండి భక్తులు పోటెత్తారు. శ్రీ సమ్మక్క,సారలమ్మ దేవతలు గద్దెకు వచ్చిన సందర్భంగా అమ్మవార్లకి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు యంత్రాంగం, దేవదాయశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసి గద్దెల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి హెడ్ హెల్మెట్లు సమకూర్చారు. గద్దెల వద్ద భక్తులు సమర్పించే బంగారాన్ని వెంట వెంటనే తరలిస్తూ అమ్మవారి గద్దెలను శానిటేషన్ సిబ్బందిచే శుభ్రపరుస్తూన్నారు. బక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో గద్దెల ప్రాంగణంలో సింగరేణి రెస్కూ టీం, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, దేవాదాయశాఖ, శానిటేషన్ సిబ్బంది, మూడు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తూన్నారు. మధ్యాహ్నం కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి వస్తున్న సందర్భంగా అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసారు. మేడారం జాతర ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య వాచ్ టవర్‌పై నుండి అమ్మవారి గద్దెల వద్ద భక్తుల రద్దీని గమనిస్తూ వైర్‌లెస్ సెట్ల ద్వారా సంబంధిత సెక్టార్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ద్వారా జాతరలో నిరంతరం గమనిస్తూ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జాతర ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య, వెంట ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్, అధికారులు ఉన్నారు. ఇదిలావుంటే అమ్మవారికి మొక్కులు చెల్లించడానికి వస్తున్న కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను జిల్లా పాలన అధికారి ఇలా త్రిపాఠి సంబంధిత ధికారులతో కలిసి ఆయా ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అమ్మవారి గద్దలు,తులాభారం,మీడియా పాయింట్ల వద్ద తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీస్,దేవాదాయ శాఖ,ప్రోటోకాల్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవారి గద్దెల ముఖద్వారం వద్ద దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎలక్ట్రిక్ మోటార్ బైకుల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

త్వరగా పూర్తిచేసి అందుబాటులో తీసుకురావాలి

అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర రాజనర్సింహా

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి22:

వైద్యాశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహా సమీక్ష చేపట్టారు. సచివాలయంలోని తన కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వరంగల్?లో 2100 బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్?లోని అల్వాల్?లో నిర్మిస్తున్న 1200 బెడ్స్ సామర్థ్యం కలిగిన టిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఎల్బీనగర్?లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం గల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సనత్ నగర్?లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్?ల నిర్మాణ పనుల పురోగతితో పాటు ఎర్రమంజిల్?లోని నిమ్స్ హాస్పిటల్ 2వేల బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న విస్తరణ పనుల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రుల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్అండ్?బీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు.

గద్దెలవద్ద కంకణావనం ప్రతిష్ట

- భారీగా తరలివస్తున్న భక్తజనం
- స్వాగత కార్యక్రమంలో మంత్రి సీతక్క

నేటి ఫోకస్ న్యూస్, ములుగు-ఫిబ్రవరి22:

మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కావడంతో భక్తులు పులకించి పోయారు. గద్దెల వద్దకు జనం భారీగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్న తరుణం ఆసన్నమైంది. మేడారంలో సమ్మక్క ఆగమన పూజలు ప్రారంభమయ్యాయి. గద్దెపై కంకవణాన్ని కోయపూజారులు ప్రతిష్టించారు. చిలకలగుట్ట నుంచి తెచ్చిన ప్రత్యేకజాతి వెదురు బొంగులే ఈ కంకవణాలు. చిలుకలగుట్ట నుంచి సమక్కను తీసుకువచ్చారు కుంకుమభరణి రూపంలో ఉన్న అమ్మవారిని కోయ పూజారులు మేడారంకు తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టించారు. కాగా.. ఇప్పటికే సారమ్మలను ఆదివాసీ పూజారులు కొమ్మ బూరలు ఊదుతూ, డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్టించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా గద్దెలపై కొలువుదీరారు. చివరగా సమక్క రాకతో జాతరలో కీలక ఘట్టం పూర్తయ్యింది. సమక్క గద్దెపైకి రాడంతో భక్తుల కోలాహలం కూడా పెరిగింది. నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మేడారం సమక్క - సారలమ్మ మహా జాతర కీలక ఘట్టానికి చేరిందని మంత్రి సీతక్క తెలిపారు.

కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 22:

మిర్యాలగూడ మండలం సీత్యాతండా గ్రామములో మిర్యాలగూడ ఏ.యం.సి మాజీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ కూతురి హిమబిందు ఎంగేజ్ మెంట్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ శ్రీ. గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని కాబోయే నవ వధూ వరూలను ఆశీర్వదించారు. వారి వెంట స్థానిక సంస్థల యం.యల్.సి యం.సి కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మోషీన్ అలీ, మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, రైతు బంధు సమితి జిల్లా కమిటీ మాజీ మెంబర్ పేలపోలు తిరుపతమ్మ, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, కుర్రా సేవ్య నాయక్, ఎంపీపీ నూకల సరళ హనుమంతు రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, భగవాన్ నాయక్, మాజీ ఏ.యం.సి వైస్ ఛైర్మన్ ర్యాంబో శ్రీనివాస రెడ్డి, కుందూరు వీరకోటి రెడ్డి, మెగ్యా నాయక్, నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కట్టా మల్లేష్ గౌడ్, లావూరి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు ఫిబ్రవరి 22:

బోనకల్ చలో ఢిల్లీ రైతుల కార్యక్రమంలో రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువ రైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మను వైరా-మధిర ప్రధాన రహదారిపై దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ.. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందెన్నారు. కేంద్ర మంత్రుల బృందం తో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తన 'ఢిల్లీ చలో' ర్యాలీని తిరిగి చేపట్టడంతో, పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరీ, శంభు పాయింట్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరీలో రైతులపై హర్యానా పోలీసులు విరుచుకుపడ్డారుని, తీవ్రంగా గాయపడిన ముగ్గు రు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర అసుపత్రికి తరలించారని, అప్పటికే శుభక్కరమ్(21) మృతి చెందాడరన్నారు.పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని కాల్పులు చేయటం దుర్మార్గమన్నారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దేశ వ్యాప్తంగా ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తంచేశారు.సోమనాథన్ సిఫారస్ ప్రకారం పంటలకు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు యంగల కరుణాకర్, య%శీ%గల వెంకటమ్మ, సునీత, సుజల మండల రైతు సంఘం నాయకులు తోటపల్లి కోటి, చావా రామకృష్ణ మాతంగి జనార్దన్ రావు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యంగల ఉజ్వల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలి

నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 22:

నాగర్ కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి నియోజకవర్గ పేరు ప్రతిష్టను దేశవ్యాప్తంగా తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో కళాశాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే విధంగా తన వంతు కృషి చేస్తానని వివరించారు. 1964 లో ప్రారంభించిన కళాశాల కొంత శిథిలావస్థకు చేరుకుందని త్వరలోనే వాటిని పునర్నిర్మాణం చేపట్టి ముందుకు సాగుతామని విద్యార్థులు విద్యలో రాణించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కృషి చేయడం జరిగిందని అందువల్లే కొన్ని శిలాఫలకాలపై ఆయన పేరు ఉందని గుర్తు చేశారు.

నారపోగు వెంకటేశ్వర్లును పరామర్శించిన డా.కోట రాంబాబు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని ఫిబ్రవరి 22:

చింతకాని మండలం వందనం గ్రామంలో చింతకాని మండల మాజీ ఎంపీపీ నారాపోగు వెంకటేశ్వర్లు తీవ్ర అస్వస్థతకు గురి అవ్వగా వారిని ఈరోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు పరామర్శించారు.వారి రిపోర్ట్స్ అన్నీ పరిశీలించి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.వారికి ఆరోగ్య పరంగా అన్ని విధాలా అండగా ఉంటాం అని మనో ధైర్యాన్ని కల్పించారు.రాంబాబు వెంట నాయకులు కన్నెబోయిన సీతరామయ్య, మందడపు శ్రీను, నారపొగు శేఖర్ తదితరులు ఉన్నారు.